ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



గాంధీ సిద్ధాంతాలే ప్రేరణ

అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జిల్లాలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

బాపూజీకి నివాళులర్పించిన వివిధ పార్టీలు



గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

జనగామ కల్చరల్, అక్టోబరు 2 : స్వేచ్ఛ, సమానత్వం కోసం బ్రిటీషు పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన పూజనీయులు బాపూజీ మహాత్మా గాంధీ అని, ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 155వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం, శాంతి కోసం గాంధీ చేపట్టిన పోరాటాలు, సిద్ధాంతాలు మనకు ప్రేరణగా నిలిచాయన్నారు. విదేశీ వస్తువులు బహిష్కరించాలని, దేశంలో తయారయ్యే దుస్తులను మాత్రమే ధరించాలని ఆనాడు గాంధీజీ చేపట్టిన ఉద్యమ ఫలితమే ఈనాడు జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అహింస అనే ఆయుధంతో చేపట్టిన ఉద్యమాలు యావత్ ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆ మహనీయుని త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలుగా పేర్కొన్నారు. గాంధీజీ కన్న కలలు సాకారమయ్యేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. పారిశుధ్యం మెరుగు కోసం జిల్లాలో చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని నాడు గాంధీజీ కన్న కలలు సాకారమవుతున్నాయన్నారు.

కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతు ల సంక్షేమాధికారి బి.రవీందర్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు, విద్యాశాఖ అధికారి కె.రాము, పశు సంవర్ధక శాఖ అధికారి రాధాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

డీసీసీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, జనగామ పట్టణ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు, కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద స్వచ్ఛ భారత్ నిర్వహించి పూలమాల వేసి

మిగతా 6వ పేజీలో...



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమున తదితరులు

తంగేడు పూలల్లో తల్లీ గౌరమ్మా...!



బతుకమ్మ కుంటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు జిల్లా వ్యాప్తంగా బుధవా రం ఎంగిలిపూల బతుకమ్మతో వైభవంగా ప్రారంభమ య్యాయి. మొదటి రోజు మహిళలు రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలు పేర్చి సాయంత్రం ఆటపాటలతో సంతోషంగా గడిపారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల పరిధిలో మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడేందుకు ఏర్పాట్లు చేశారు. ఆడిపాడిన తరువాత బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

- జిల్లాలో అంబరాన్నంటిన ఎంగిలిపూల సంబురం
- ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు
- ఆడిపాడిన మహిళలు, చిన్నారులు
- వర్షంతో ఆలస్యంగా తొలిరోజు కార్యక్రమం

జనగామ కల్చరల్, అక్టోబరు 2 : తంగేడు పూలల్లో తల్లీ గౌరమ్మా ..! మాతల్లీ .... బతుకమ్మ అంటూ మహిళా లోకం నినదించింది. ఆడపడచులంతా పుట్టింటికి చేరి ఘనంగా చేసే వేడుక, తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం బతుకమ్మ పండుగ. తమ బతుకులు బాగుండాలని, ముత్తయిదువలుగా విలసిల్లాలని మహిళలు భక్తి శ్రద్ధలతో గౌరమ్మను వేడుకున్నారు. ఏటా వచ్చేదే అయినా ఎప్పుడూ నిత్య నూతనంగా తేజరిల్లే బతుకమ్మకు ఆడపడచులు ఉత్సాహంగా ప్రణమిల్లారు. తెలంగాణ ప్రత్యేక పర్వదినమైన బతుకమ్మ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆడపడచుల ఔన్నత్యానికి సూచిక, పూలనే పూజించే విశిష్టమైన బతుకమ్మ పండుగను జనగామ జిల్లా కేంద్రంలో బుధవారం ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకున్నారు. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైంది. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో ఊరూ వాడా పూలవనంగా మారిపోయింది. పూలనే దేవతగా కొలిచే పండుగ, ప్రకృతితో ముడిపడ్డ ప్రత్యేకమైన బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వయసుతో సంబంధం లేకుండా మహిళలు ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు. తొలి రోజు ఆలయ ప్రాంగణాల్లో గ్రామీణ ప్రాంతాల్లో చెరువు గట్లపై వాగులు, కుంటల వద్ద మహిళామణులు అత్యంత ఉత్సాహంతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన దుస్తులు, వస్త్రాలంకరణతో ముస్తాబైన అతివలతో తరలివచ్చిన బతుకమ్మ సౌందర్య శోభతో పులకించిపోయింది. చిత్తూ ... చిత్తూల బొమ్మ... శివుని ముద్దుల గుమ్మ ... అంటూ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ వలయాకారంగా తిరుగుతూ డీజే పాటలతో మహిళలు హోరెత్తించారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి ఒకరినొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.

కొనసాగిన తంగేడు, గునుగు పూల కొరత

ఇటీవలి కాలంలో వర్షాలు కురిసినప్పటికీ అటవీ నిర్మూలన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో తంగేడు చెట్లు అంతరించిపోయాయి. అరకొరగా ఉండే గునుగు పూల చెట్లు సైతం కలుపు నివారణలో కనుమరుగైపోయాయి. దీంతో ఈ సారి బతుకమ్మ వేడుకలకు తంగేడు, గునుగుపూలు కరువయ్యాయి. జిల్లా కేంద్రంలో ఏర్పాటైన పూల దుకాణాల్లో తంగేడు పూల కట్ట, గునుగు పూల కట్ట ఒక్కంటికి రూ.10.లు ధర పలికింది. కిలో బంతిపూలు రూ.150.లకు వ్యాపారులు విక్రయిస్తుండడంతో ప్రజలు బతుకమ్మ పర్వదినాన పూల కొనుగోలుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

తొలిరోజు ఉత్సాహంగా...

జిల్లాలో బతుకమ్మ పర్వదిన వేడుకలను తొలిరోజు ఉత్సాహంగా నిర్వహించారు. బతుకమ్మ తొలిరోజు గునుగు, చేమంతి, బంతి, బీర, కట్ల పూలతో పేర్చిన బతుకమ్మలను చేతిలో పట్టుకొని, కొంతమంది పెద్ద బతుకమ్మలను నెత్తిన పెట్టుకొని గుంపులు, గుంపులుగా చెరువు గట్లు, దేవాలయ ప్రాంగణాలు, వాగులు, వంకల వద్దకు చేరుకున్నారు. కొత్తగా వచ్చిన స్నేహితులు, బంధువులతో ముచ్చటిస్తూ, యోగక్షేమాలు తెలుసుకుంటూ కలిసికట్టుగా ఆడిపాడి బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంట, రంగప్ప చెరువు, బాణాపురం, సాయిబాబా దేవాలయం, శివాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, సంతోషిమాత దేవాల యం, పాతబీటు బజారు, గుండ్లగడ్డ, పద్మశాలి కాలనీ, గీతానగర్, బాలాజీనగర్, సంజయ్‌నగర్, అంబేడ్కర్‌నగర్, సత్రం ఏరియా, భవానినగర్, శ్రీవిల్లాస్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, గిర్నిగడ్డ ప్రాంతాలతో పాటు మండలం లోని చీటకోడూరు, చౌడారం, మరిగడి, గానుగుపహాడ్, శామీర్‌పేట ప్రాం తల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వందలాదిగా మహిళలు బతుకమ్మ ఆడి పాడారు.

వర్షంతో అంతరాయం...

ఎంగిలిపూల బతుకమ్మకు అప్పుడప్పుడు వర్షం అంతరాయం కలిగిస్తుంది. 2022లో వర్షం అంతరాయం కలిగించగా ఈ సారి తొలి బతుకమ్మకు అంతరాయం కలిగిచింది. బతుకమ్మలనుతీసుకెళ్లే సమయం అనగా 4 గంటల నుంచి 5గంటల వరకు భారీ వర్షం కురియడంతో ఆడపడచులు నిరాశకు గురయ్యారు. గంట తరువాత వర్షం తగ్గినప్పటికీ మైదానాలు బురదగా మారడంతో మహిళామణులు ఆలస్యంగా బతుకమ్మలను తీసుకురావాల్సి వచ్చింది. ఎట్టకేళకు తొలి బతుకమ్మను నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.



గీతాశ్రమం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బాలాజీనగర్‌లో బతుకమ్మల కోలాహలం

పొలం పనులు చేస్తుండగా పిడుగుల వర్షం

ఉమ్మడి జిల్లాలో రెండు ఘటనల్లో ముగ్గురు మహిళల మృతి

చౌళ్లపల్లిలో ఇద్దరు వ్యవసాయ కూలీలు కన్నుమూత..
పేద కుటుంబాల్లో విషాదం

భూపాలపల్లి జిల్లా రంగయ్యపల్లిలో మహిళా రైతు బలి

మహబూబాబాద్ జిల్లా
కొత్తగూడ మండలంలో ఒకరికి అస్వస్థత



ఇటుకాల నిర్మల (ఫైల్)



సోలెంక రమ (ఫైల్)



రేగొండ మండలం రంగయ్యపల్లికి చెందిన లక్ష్మి మృతదేహం

వివరాలు 5లో..

వర్సిటీలో ఏఆర్ అశోక్‌బాబు హల్‌చల్

వివరాలు 5వ పేజీలో

భారీ వర్షం

గాలి దుమారానికి కూలిన చెట్లు, విరిగిన విద్యుత్ స్తంభాలు

లింగాలఘణపురం, అక్టోబరు 2 : మండల వ్యాప్తం గా బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు ఎడతెరిపి లేకుండా కుండపో తగా కురిసిన వర్షానికి తోడుగా గాలిదుమారం రావడంతో నెల్లుట్ల వద్ద జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. అక్క డక్కడ చెట్లు కూడా నేలకూలడంతో ప్రజలు ఇబ్బం దులకు గురయ్యారు. బతుకమ్మలు ఆడేందుకు చదును చేసిన మైదానాలు చాలా చోట్ల బురదమయంగా మారి పోవడంతో మహిళలు అసౌకార్యానికి గురయ్యారు. మండలంలో మొత్తంగా 47.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు.

గాలి వానకు నేలకూలిన చెట్లు

నర్మెట : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం గాలి వాన కురిసింది. బొమ్మకూరు, హన్మంతాపూర్‌లో చెట్లు నేలకూలాయి. హన్మంతాపూర్ లో గాలి వానకు చెట్టు కూలి రేకులు, విద్యుత్ తీగలపై పడింది. బొమ్మకూరులో పంప్‌హౌజ్ పక్కన చెట్టు విరిగి కొమ్మలు విద్యుత్ తీగలపై పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గంట పాటు విద్యుత్ సరాఫరాలో అంతరా యం ఏర్పడింది. విద్యుత్ అధికారులు వెంటనే విద్యుత్ తీగలపై పడిన చెట్లను తొలగించి విద్యుత్‌ను సరాఫరా చేసినట్లు ఏఈ నర్సింహులు తెలిపారు.



హన్మంతాపూర్‌లో గాలివానకు రేకులపై కూలిన చెట్టు



బొమ్మకూరులో విద్యుత్ తీగలపై విరిగి పడ్డ చెట్టు

మునిసిపాలిటీలో స్వచ్ఛతా హీ సేవా

జనగామ కల్చరల్, అక్టోబరు 2: గాంధీ జయంతి వేడుకలు జనగామ మునిసిపల్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మునిసిపల్ కౌన్సిల్ హాల్ లో పారిశుధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు.

కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమున, కమిషనర్ వెంకటేశ్వర్లు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ్‌కుమార్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 2 : రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు, అనంతరం పురుషోత్తం రెడ్డి చిత్రపటం వద్ద మంత్రితో కలిసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను మంత్రిని అడిగి తెలుసుకున్నారు. మంత్రితో పాటు ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, వారి కుటుంబ సభ్యులతో కడియం మాట్లాడి వారిని పరామర్శించారు.



పురుషోత్తంరెడ్డి చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే కడియం

నేటి నుంచి దేవీ నవరాత్రి ఉత్సవాలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, అక్టోబరు 2: డివిజన్ కేంద్రం స్టేషన్ ఘన్‌పూర్‌లో బతుక మ్మ, విజయదశమి పర్వదినం పురస్కరించుకుని ఈ నెల 3 నుంచి 12 వరకు దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక రామలింగేశ్వరస్వామి దేవాలయం ఎదురు వీధిలో ఉన్న హనుమాన్ జ్యోతిషాల యంలో ఉత్సవాలకు ఏర్పాట్లుచేశారు. దేవీవిగ్రహాన్ని స్థానిక ప్రముఖవ్యాపారి గన్ను శ్రీనివాస్, సునిత దంపతులు తయారు చేయించి అందించారు. శరవన్నరాత్రి ఉత్స వాల్లో భాగంగా 3న బాల త్రిపుర సుందరిగా దేవీని అలంకరించి అష్టకం పఠిస్తారు. 4న గాయత్రీ దేవిగా, 5న అన్నపూర్ణా దేవీగా, 6న లలిత త్రిపుర సుందరీ దేవిగా, 7న మహా చండీగా, 8న మహాలక్ష్మిగా, 9న శ్రీ సరస్వతీ దేవిగా, 10న దుర్గాదేవీగా, 12న శ్రీ రాజరాజేశ్వరిగా అలంకరిస్తారు. 9 రోజుల పాటు దేవికి అర్చనలు, హోమాలు, కుంకుమ పూజలు, స్తోత్రాలు, పారాయణాలు వేద పండితుల నేతృత్వంలో నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. వివరాలకు 9705063113 సెల్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్



వెరిఫికేషన్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జనగామ కల్చరల్, అక్టోబరు 2 : డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. జనగామ జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ ఉన్నత పాఠశాలలో డీఎస్సీ-2024 నియామకంలో భాగంగా సెకండరీ గ్రేడ్ టీచర్ విభాగంలో 1:3 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికేట్లను పరిశీలనా బృంద సభ్యులు పరిశీలించారు. ఈ పరిశీలన కేంద్రంలో 302 మంది తెలుగు మీడియం అభ్యర్థులు, 3 ఉర్దూ మీడియం అభ్యర్థులతో కలిపి మొత్తం 305 మంది అభ్యర్థులకు ధృవపత్రాలను ఈ నెల 3 వరకు పరిశీలిస్తారు. కాగా పరిశీలన జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్, డీఈవో కె.రాముతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రక్రియలో చెక్‌లిస్టుతో పాటు గెజిటెడ్ సంతకం చేయించిన రెండు సెట్ల జిరాక్స్ కాపీలను, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలను తెచ్చుకోవాలని డీఈవో అభ్యర్థులకు సూచించారు. ధృవపత్రాల పరిశీలనకు ముగ్గురు సభ్యులతో కూడిన ఐదు టీంలను ఏర్పాటు చేశారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు వివరాలు పక్కాగా..!



క్షేత్ర స్థాయిలో నోడల్, స్పెషల్ అధికారుల నియామకం

పైలట్ ప్రాజెక్టు కింద కుటుంబాల ఎంపిక

నేటి నుంచి ఐదు రోజుల పాటు సర్వే

జనగామ కల్చరల్, అక్టోబరు 2 : బహుళ ప్రయోజనాలు చేకూర్చే లక్ష్యంతో ప్రభుత్వం డిజిటల్ కార్డులు జారీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతీ కుటుంబానికి సంబంధించిన పక్కా వివరాలు నమోదు చేసేందుకు గాను సర్వే నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. క్షేత్ర స్థాయిలో నోడల్, స్పెషల్ అధికారులను నియమించింది. జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా వివరాలు సేకరించనున్నారు. ఇందుకోసం అక్టోబరు 3 నుంచి 7వరకు ఐదు రోజుల పాటు సర్వే నిర్వహించనున్నారు.

క్షేత్ర స్థాయిలో సర్వే

పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాల్లో అక్టోబరు 3నుంచి 7వరకు జరిగే సర్వేలో క్షేత్ర స్థాయిలో అధికారులు ప్రతీ ఇంటికీ వెళ్లి, ఆయా కుటుంబాల సమగ్ర వివరాలు సేకరించి నమోదు చేస్తారు. ఇందుకోసం నోడల్ అధికారులను, కో-ఆర్డినేషన్ అధికారులను, క్షేత్ర స్థాయిలో వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బృందాలను ఏర్పాటు చేశారు.

జనగామ నియోజకవర్గంలో 138 కుటుంబాలు

జనగామ నియోజకవర్గానికి సంబంధించి జనగామ మండలం పెద్ద తండాలోని 138 కుటుంబాలను ఎంపిక చేశారు. ఈ గ్రామానికి ఎంపీడీవో, ఏఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా, అంగన్వాడీ వర్కర్లతో కూడిన ఒక బృందం సభ్యులు సర్వేలో పాల్గొంటారు. వీరికి నోడల్ అధికారిగా డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కో-ఆర్డినేషన్ అధికారిగా జెడ్పీ సీఈవో సరిత వ్యవహరిస్తారు.

జనగామ మునిసిపాలిటీ పరిధిలో 423

జనగామ మునిసిపాలిటీకి సంబంధించి 24వ వార్డులోని పాతబీటు బజారు, కురుమవాడ, నాగులకుంటలోని 423 కుటుంబాలను ఎంపిక చేశారు. ఈ సర్వే కోసం క్షేత్రస్థాయిలో మునిసిపల్ కమిషనర్, మేనేజర్, తహసీల్దార్, ఎంఆర్ఐ, రెవెన్యూ, మునిసిపల్‌కు సంబంధించిన అధికారులతో కూడిన మూడు బృందాలుంటాయి. వీరికి నోడల్ అధికారిగా జనగామ ఆర్డీవో కొమురయ్య, కో-ఆర్డినేషన్ అధికారిగా జెడ్పీ సీఈవో సరిత వ్యవహరిస్తారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో 374 కుటుంబాలు

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి సంబంధించి రఘునాథపల్లి మండలం కన్నాయపల్లిలో 196, మాదారంలో 178 కుటుంబాలతో మొత్తం 374 కుటుంబాలను ఎంపిక చేశారు. క్షేత్ర స్థాయిలో తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా, అంగన్వాడీ వర్కర్‌తో కూడిన రెండు బృందాలు నియమించారు. జనగామ ఆర్డీవో కొమురయ్య నోడల్ అధికారిగా, డీపీవో స్వరూప కో-ఆర్డినేషన్ అధికారిగా వ్యవహరిస్తారు.

పాలకుర్తిలో 165 కుటుంబాలు

పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించి పాలకుర్తి మండలం రాఘవాపురం గ్రామంలోని 165 కుటుంబాలను ఎంపిక చేశారు. క్షేత్ర స్థాయిలో మండల తహసీల్దార్, ఏఆర్ఐ, పంచాయతీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా, అంగన్వాడీ వర్కర్‌తో కూడిన రెండు బృందాలు సర్వేలో పాల్గొంటాయి. స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న నోడల్ అధికారిగా, డీఆర్‌డీవో పీడీ వసంత కో-ఆర్డినేషన్ అధికారిగా వ్యవహరిస్తారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- షేక్ రిజ్వాన్ బాషా, జిల్లా కలెక్టర్



ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియ కోసం జరిగే సర్వేను పకడ్బందీగా, పక్కా కార్యాచరణతో నిర్వహించాలి. ప్రతీ అధికారి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలి. కుటుంబ సభ్యుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి. పూర్తి వివరాలను నమోదు చేయాలి. ఫొటోను సేకరించడం తప్పనిసరి కాదు. ఫొటో కోసం ఎవరినీ ఒత్తిడి చేయరాదు.

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10,2.55,3.20,3.50,4.10,6.15

జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30,11.00 హిందీ: 9.00,6.55,10.40

శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినీటౌన్ - మియాపూర్ 8.20,10.00,11.50,3.20,4.20

ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 8.00,8.20,9.50,11.35,11.55,3.10,3.30,4.25,6.45,7.05,10.20,10.40,11.00
బి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 8.00,8.20,8.40,9.30,11.35,11.55,12.15,3.10,3.30,3.50,6.45,7.00,7.25,10.20,10.40,11.00
ఎం.పి మాల్ - కాచిగూడ 8.00,8.20,9.40,11.30,12.00,3.00,3.30,6.40,7.05,10.15,10.40
ఏషియన్ రాధిక - కాప్రా 9.00,9.15,12.30,12.45,3.50,4.00,7.15,7.30,10.30,10.45
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 9.00,9.10,9.20,12.20,12.30,12.40,3.40,3.50,4.00,7.00,7.20,10.20,10.30,10.40
ఎంజెలర్ సినీప్లెక్స్ - నారపల్లి 9.00,9.10,9.20,12.20,12.30,12.40,3.40,3.50,7.00,7.10,7.20,10.20,10.30,10.40
జె.పి.సినిమాస్ - చందానగర్ 9.00,9.10,9.20,9.45,12.20,12.30,12.40,3.40,3.50,4.00,4.10,7.20,7.30,7.40,10.20,10.30,10.40,10.50
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 8.30,8.35,8.40,8.45,9.00,12.00,12.10,12.15,12.20,12.30,3.40,3.50,3.55,3.55,3.55,7.30,7.30,7.35,7.35,10.50,11.05,11.05,11.10

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.30	జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.20,3.00,6.40,10.20
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,11.30,2.15,6.00,9.45	సెన్సేషన్ సప్తగిరి - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిపూజా 70 - సూరారం 11.15,2.45,6.00,9.15
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.15,9.45	శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.30,6.00,9.30	మెట్రో 70 ఎంఎం - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30	శ్రీ కృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.20,2.30,6.20,10.00	ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.15,6.00,9.15	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ 11.00,2.30,6.00,9.30	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 10.45,2.30,6.15,10.00	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,10.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.15	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.45,2.15,6.00,9.45
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,11.05,2.45,2.50,6.30,6.35,10.10,10.15	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	రాఘవేంద్ర 70 - బీబీనగర్ 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.30,6.00,9.30	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 10.45,2.00,5.45,9.15	BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
పుష్ప 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.20,6.00,9.20	శెల్బీ సినిమాస్ ఎ/సి - చౌదరిగూడ 11.00,2.30,6.00,9.30
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.30,6.00,9.30	
	విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.20,3.00,6.40,10.20	

హిందీ వర్షన్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 6.30,10.15	నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.00,7.05,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 1.15pm
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.15,2.30,6.00,9.15	ఎం.పి మాల్ - కాచిగూడ 9.30,6.55,10.30	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 4.50,11.20
సెన్సేషన్ సప్తగిరి - ఖైరతాబాద్ 11.30,6.30,10.00	మంత్రామాల్ - అత్తాపూర్ 1.15,4.00,7.30,10.30	సినీమ్యాక్స్ 70 - జహీరాబాద్
సాయిరాజ ఎ/సి - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30	సుధా - శాలిబండ 1.05,4.15,7.00,7.40,8.05,11.05,11.10	నటరాజ్ 70 - నిజామాబాద్
		మహేశ్వరి 70 - ఆదిలాబాద్

MASS JATHARA



వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్2 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్
దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం
జయ డీలక్స్ - పరకాల
భారతీయ - వర్ధన్నపేట్
శారద క.మం - కమలాపూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం
శ్రీతిరుమల - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
రఘు పి.పా - చెర్ల
వాసవి 70 - వైరా
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ 70 - బోనకల్
వెంకటరమణ - తల్లాడ
లక్ష్మీనరసింహ - ఎన్కూర్
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
సాయిబాలాజీ - నేలకొండపల్లి

కరీంనగర్
మమత - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట

శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయికల్

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
విజయ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి 70 - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస 70 - వనపర్తి
మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస 70 - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరామ - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్
పద్మనాభ - ముక్తిపాడ్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
సవ్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా

వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పి.పా - దామరచర్ల
తారా సినిమా - మోత్కూర్

ఆదిలాబాద్
నటరాజ్-ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జెన్నారం
శ్రీనివాస్ - చెన్నూర్
పిక్చర్‌హౌస్ - అసిఫాబాద్

మెదక్
సినీమ్యాక్స్ 70 - మెదక్
బాలాజీ - సిద్దిపేట
సితార 70 - సంగారెడ్డి
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
తిరుమల - తాండూరు
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ భవాని - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ
సాయిబాబా 70 - శంకర్‌పల్లి

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మీరజ్ సినిమాస్ - రాయచూర్
చంద్రహాస్ - గంగావతి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
శివే 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మి 70ఎంఎం - కర్టగి
లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
భరత్ ఎ/సి - దేవదుర్గ్
విజయ్ ఎ/సి - మస్కి
S.A టాకీస్ - పొట్నల్
మారుతి ఎ/సి - కుస్టగి
అపర్ణ 70 - మాన్వి
ఎంపైర్ థియేటర్ - లింగ్‌సూర్
నంది 70 - కనకగిరి

నవీన్‌రాజ్‌కు గన్‌మెన్స్ తొలగింపు

హనుమకొండ టౌన్, అక్టోబర్ 2: కొండా దంపతుల ప్రధాన అనుచరుడు నవీన్‌రాజ్‌కు గన్‌మెన్స్ తొలగిస్తూ సీపీ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. కొంతకాలంగా పలు వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన నవీన్‌రాజ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో వరంగల్ ఇస్లామియా కళాశాల వద్ద మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో హనుమకొండ ఇన్‌స్పెక్టర్ వైసతీష్‌తో నవీన్‌రాజ్ గొడవపడ్డాడు. అంతకు ముందు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశాల్లో ఎలాంటి ప్రొటోకాల్ లేకున్నా ఏసీపీ, సీఐలతో సెల్యూట్ చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో సొంత పార్టీ నాయకులతో పాటు పలువురి నుంచి పోలీసులకు ఫిర్యాదులు అందడంతో నవీన్‌రాజ్‌కు కేటాయించిన గన్‌మెన్స్‌ను తొలగిస్తూ సీపీ నిర్ణయం తీసుకున్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am


SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

రేపే బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల



(150/- 100/- 50/-)

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00	ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.15,6.15	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.15	తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00

ALL MULTIPLEX RATES (200/- 250/-)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.45,12.45,4.35,7.30,10.45
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
బికాప్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.45,7.55,11.10
సుధా - శాలిబండ 10.30,2.30,4.50,11.10
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10,4.40,7.50,11.05
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.05,1.10,4.15,7.25,10.30
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.35,7.30,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,4.20,7.20,10.45
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.45,10.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 11.00,1.00,4.00,10.45
స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.30
టివోలి - సికింద్రాబాద్ 11.00,4.50,10.50

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

అంజలి ఎ/సి - సికింద్రాబాద్ (ఒక రోజు మాత్రమే)
11.00,2.00,6.00,9.00

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 7.30pm
పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.30am
నెక్లెస్ సత్య - కావాడిగూడ 10.40am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	మంత్రామాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
బికాప్ - హైటెక్‌సిటీ	సుధా - శాలిబండ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	శివరంగ - దిల్‌సుఖ్‌నగర్

BGM STUDIO RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.50pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
గలేరియా - పంజాగుట్ట 10.00am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 6.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.15pm
పివిఆర్ - ముసారాంబాగ్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.50pm	

వెంకటరామ - వరంగల్	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	పూర్ణిమ - రాయచూర్
వేణుమాల్ - నిజామాబాద్	నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి	ముంజునాథ్ - సింధనూర్
సినిమాస్ - ఆర్మూర్	రామ 70ఎంఎం - వనపర్తి	కనకదుర్గ - గంగావతి

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

వర్సిటీ భూకబ్జాలపై మరో ముగ్గురు ఉద్యోగులు ఔట్

కేయూ క్యాంపస్, అక్టోబరు 2: కాకతీయ యూనివర్సిటీ భూ కబ్జాల ఆరోపణలపై వర్సిటీ అధికారులు బుధవారం మరో ముగ్గురు ఉద్యోగులపై చర్యలకు దిగారు. వర్సిటీలో ఉద్యోగం చేస్తూ వర్సిటీ భూముల్లోనే ఆక్రమంగా ఉంటున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా రెవెన్యూ, మున్సిపల్, విజిలెన్స్ అండ్ మున్సిపల్ జాయింట్ యాక్షన్ కమిటీ తాజాగా వర్సిటీ భూముల్లో రీ సర్వే చేపట్టింది. ఈ తాజా సర్వేలో వచ్చిన సమాచారం మేరకు ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ సూచనలకు అనుగుణంగా వర్సిటీలో శాశ్వత ఉద్యోగులైన ఇద్దరితో పాటు మరో కాంట్రాక్టు ఉద్యోగిని విధుల్లోంచి టర్మినేట్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. వేటుకు గురైన వర్సిటీ శాశ్వత ఉద్యోగులైన బయో కెమిస్ట్రీ విభాగంలో ల్యాబ్ అటెండర్ బుచ్చయ్య, పబ్లికేషన్ సెల్ ఉద్యోగి ఎల్లస్వామిలను విధుల్లోంచి సస్పెండ్ చేశారు. అలాగే కేయూ ఎన్‌ఎస్‌ఎస్ విభాగంలో డ్రైవర్‌గా కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న యాదగిరిని ఉద్యోగంలోంచి టర్మినేట్ చేస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యుదాఘాతంతో తాటి చెట్టు దగ్ధం

వేలేరు. అక్టోబరు 2: వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో బుధవారం వీచిన బలమైన ఈదురు గాలులకు గ్రామ శివారులో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి తగిలాయి. దీంతో సమీపంలోని తాటి చెట్టుపై ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీప ప్రజలు భయభ్రాంతులకు గురైయ్యారు. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్థులు ఆరోపించారు. వెంటనే విద్యుత్ లూజ్‌వైర్లను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.

'లార్డ్'కు ఉత్తమ స్వచ్ఛంద సంస్థ అవార్డు


అవార్డు అందుకుంటున్న సంస్థ నిర్వాహకుడు డాక్టర్ నారగాని నరేష్‌గౌడ్

బాలసముద్రం, అక్టోబరు 2: లార్డ్ సంస్థకు రాష్ట్ర ఉత్తమ స్వచ్ఛంద సంస్థ అవార్డును అందించినట్లు సంస్థ నిర్వాహకుడు డాక్టర్ నారగాని నరేష్‌గౌడ్ బుధవారం తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రభుత్వం వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్టసేవలు అందిస్తున్న సంస్థలు, వ్యక్తులకు ఉత్తమ పురస్కార, ఉత్తమ స్వచ్ఛంద సంస్థ అవార్డులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా అవార్డులను, ప్రశంసాపత్రాలను అందించి శాలువాతో సత్కరించి రూ.5వేలు నగదు బహుమతిని అందించినట్లు తెలిపారు.

పొలం పనులు చేస్తుండగా పిడుగుల వర్షం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు ఘటనల్లో ముగ్గురు మహిళల మృతి


మొండ్రాయిగూడెంలో అస్వస్థతకు గురైన బాలు


రేగొండ మండలం రంగయ్యపల్లికి చెందిన లక్ష్మి(ఫైల్)


చౌళ్లపల్లికి చెందిన నిర్మల, రమ మృతదేహాలు

ఆత్మకూరు / రేగొండ/ కొత్తగూడ, అక్టోబరు 2 : వారంతా పొలం పనులు చేసుకుంటున్నారు. ఉదయం నుంచి ఎండగా ఉన్న వాతావరణం కాస్తా ఒక్కసారిగా మారిపోయింది. అప్పటి వరకు ఎండ, ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం మొదలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల పిడుగులు కూడా పడ్డాయి. దాంతో హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం చౌళ్లపల్లిలో ఇద్దరు వ్యవసాయ మహిళా కూలీలు, భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లిలో ఓ మహిళా రైతు మృతి చెందారు. ఇక మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మొండ్రాయిగూడెం తండాలో ఓ ఇంటి సమీపంలో పిడుగు పడి ఓ వ్యక్తి అస్వస్థతకు గురయ్యాడు. ఈ ఘటనలకు సంబంధించిన వివరాలివీ.. ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామానికి చెందిన ఇటుకాలపల్లి నిర్మల(51), సోలంకె రమ(45) అనే ఇద్దరు మహిళలు వ్యవసాయ కూలీ పనులకు వెళుతుంటారు. రోజులాగే బుధవారం కూడా గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో పనిచేసేందుకు మరో ముగ్గురు మహిళలతో కలిసి వెళ్లారు. వారంతా పొలం పనులు చేస్తుండగా బుధవారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం మొదలైంది. దీంతో ఆ ఐదుగురుకూలీల్లో నిర్మల, రమ తమకు దగ్గరలో ఉన్న చెట్టుకిందికి వెళ్లారు. అదే సమయంలో చెట్టుపై పిడుగు పడడంతో వారిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మిగతా ముగ్గురు భయాందోళకుగురై పొలం నుంచి పరుగుపెట్టారు. విషయాన్ని గ్రామస్థులకు తెలుపగా వారు అక్కడికి చేరుకుని మృత దేహాలను పరిశీలించి పోలీసులు సమాచారం ఇచ్చారు. అయితే దసరా పండుగ ఖర్చులకు అవసరమొస్తాయని కూలీ పనులకు వెళ్లిన ఆ ఇద్దరు మహిళలు మృతి చెందడంతో చౌళ్లపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల్లో ఒకరైన నిర్మలకు భర్త రాజేందర్ వివాహితులైన ముగ్గురు కూతుళ్లున్నారు. మరో మృతురాలు రమకు భర్త మహేందర్, ఇద్దరు కుమారులున్నారు. ఆత్మకూరు ఎస్‌ఐ పరమేశ్వర్ ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్నారు. అలాగే భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రంగయ్యపల్లిలో గ్రామానికి చెందిన కారట్లపల్లి లక్ష్మి(45) తనసొంత మిరప తోటకు ఎరువు చల్లేందుకకని బుధవారం మధ్యాహ్న సమయంలో వెళ్లింది. సరిగ్గా అదే సమయంలో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసి.. పిడుగుపడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త నగేశ్, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం తరపున సాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి తదితరులు కూడా లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని మొండ్రాయిగూడెం తండాకు చెందిన బానోత్ బాలు ఇంటి సమీపంలో పిడుగుపడింది. ఆ తీవ్రతకు బాలు అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాలును తొలుత కొత్తగూడలోని పీహెచ్‌సీకి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ఆస్పత్రికి తరలించారు.


నగరంలోని ఓ రెస్టారెంట్‌లో మాంసాహార భోజన విక్రయాలు

గాంధీజయంతి రోజు విచ్చలవిడి జంతు వధ

పెద్దల పండుగ రావడంతో మద్యం, మాంసం విక్రయాలు

హనుమకొండ, అక్టోబర్ 2 (ఆంధ్రజ్యోతి): గాంధీ జయంతి రోజు మాంసం, మద్యం విక్రయాలు నిషేధం. కానీ ఇదే రోజు పితృఅమావాస్య రావడంతో మద్యం, మాంసం విక్రయాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. వరంగల్ నగరంలో గాంధీ జయంతి రోజు మాంసం విక్రయాలు జోరుగా సాగాయి. పలు చోట్ల మాంసం విక్రయదారులు మటన్, చికెన్‌ను నిర్భయంగా విక్రయిస్తుండడం కనిపించింది. హోటళ్లలో మటన్, చికెన్ బిర్యానీ విక్రయించారు. సాధారణంగా గాంధీ జయంతి రోజు జంతు వధ నిషేధం. మాంసం దుకాణాలు తెరవవద్దు. మద్యం షాపులు సైతం బంద్ పాటించాలి. కానీ వ్యాపారులు దీనిని లెక్క చేయలేదు. రోడ్డు పక్కనే బాహాటంగా అమ్ముతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు చూసీచూడనట్టు వెళ్లిపోయారు. మద్యం విక్రయాలు సాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. అహింసను ఆయుధంగా చేసుకొని స్వతంత్రం తెచ్చిన మహాత్ముడి జయంతి రోజునే ఇలాంటి అపచారం జరగడం పట్ల గాంధేయవాదులు ఆవేదన చెందుతున్నారు.

గాంధీ జయంతి.. మహాలయ అమావాస్య..

ఈ సారి గాంధీ జయంతి రోజే పితృదేవతలకు పిండ ప్రదానాలు చేసే పెద్దల పండుగ మహాలయ అమావాస్య రావడంతో పెద్ద చిక్కొచ్చి పడింది. పెద్దల పండుగ అంటేనే మద్యం, మాంసం ఉంటాయి. స్వర్గస్తులైన పెద్దలకు అవి రెండు నైవేద్యంగా సమర్పించి, ఆపై తాము పుచ్చుకుంటారు. కానీ గాంధీ జయంతి రోజు మద్యం, మాంసం విక్రయాలపై నిషేధం ఉండడంతో చిక్కొచ్చి పడింది. అయినా మార్కెట్‌లో డిమాండ్‌ను బట్టి మద్యం, మాంసం వ్యాపారులు విక్రయాల వైపే మొగ్గు చూపారు. సాధారణ రోజుల కన్నా ఈ రోజు ఎక్కువ అమ్మకాలు జరుగుతాయి కనుక బిజినెస్ ఎందుకు పోగొట్టుకోవాలనుకుని నిషేధం ఉన్నా.. నిశ్చింతంగా తమ వ్యాపారాలు కొనసాగించారు.

బెల్టుషాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

హనుమకొండ టౌన్, అక్టోబర్ 2: గాంధీ జయంతి సందర్భంగా వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్స్ మూసివేయడంతో నగర శివార్లలో బెల్టు షాపులు జోరుగా విక్రయాలు జరిపాయి. ముందురోజే వైన్ షాపుల నుంచి పెట్టెల కొద్దీ మద్యాన్ని బెల్టుషాపు నిర్వాహకులు తరలించి నిల్వపెట్టుకొని అధిక ధరలకు విక్రయించారు. విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందడంతో కమిషనరేట్‌లోని మిల్స్‌కాలనీ, కేయూసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బెల్టు షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు జరిపి లక్షల విలువైన వివిధ రకాల బ్రాండ్‌ల మద్యాన్ని పట్టుకొని సీజ్‌చేశారు. కేయూసీ పీఎస్ పరిధిలోని నిరూప్‌నగర్ తండాలో ఆడెపు రమాదేవి బెల్టుషాపు నుంచి రూ.54,600 విలువ చేసే మద్యం, భూక్య లైలు నుంచి రూ.50,590 విలువ చేసే మద్యం, మిల్స్‌కాలనీ పీఎస్ పరిధిలోని శాకాసికుంటలోని ఎనగందుల లలిత, ఎం.డి. సలీంల నుంచి రూ.38,200 విలువ చేసే మద్యంను పట్టుకొని సీజ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్స్ సార్ల రాజు, ఆర్‌ఎస్సై భానుప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రారంభమైన డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన


అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన చేస్తున్న దృశ్యం

వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 2: డీఎస్సీ-2024లో అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ఎట్టకేలకు బుధవారం నుంచి హనుమకొండలోని సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైంది. మంగళవారం నుంచే ప్రారంభం కావాల్సిన సర్టిఫికెట్ల పరిశీలన.. 1:3 ప్రాతిపదికన రావాల్సిన అభ్యర్థుల మెరిట్ లిస్టులు బుధవారం ఉదయం రావడంతో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు మార్గం సుగమం కావడంతో పరిశీలనను విద్యాశాఖాధికారులు ప్రారంభించారు. 10 బృందాలను ఏర్పాటు చేసి సర్టిఫికెట్ల పరిశీలనను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు డీఈవో డి.వాసంతి తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలనలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు వాసంతి తెలిపారు. అభ్యర్థుల సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. అన్ని కౌంటర్ల వద్దకు వెళ్లి ఆమె పరిశీలన తీరును చూశారు. మొదటి రోజు 72 తెలుగు మీడియం, 10 ఉర్దూ మీడియం మొత్తం 82 ఎస్జీటీ పోస్టులకుగాను 1:3 ప్రాతిపదికన 206 మంది అభ్యర్థులను సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పిలిచామన్నారు. అయితే 9 ఉర్దూ మీడియం ఎస్జీటీ పోస్టులకు 10 మంది అభ్యర్థులు మాత్రమే ఉండటం విశేషం. వెరిఫికేషన్ ప్రక్రియ రాత్రి వరకు కొనసాగింది. కాగా, విద్యుత్ అంతరాయం, వర్షంతో కొద్దిసేపు సర్టిఫికెట్ల పరిశీలనలో అంతరాయం ఏర్పడింది.

వసతులు కల్పించని అధికారులు

పెద్ద సంఖ్యలో సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు పరిశీలన కేంద్రంలో కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు చెట్ల కిందనే సేద తీరుతూ కనిపించారు. పరిశీలన కేంద్రంలో కనీసం టెంట్లు, మంచినీటి సౌకర్యాలు, అభ్యర్థులు వేచి ఉండేందుకు కుర్చీలు ఏర్పాటు చేయలేదు. చంటి పాపల తల్లులు సైతం చెట్ల నీడనే సేదతీరారు. సర్టిఫికెట్ల పరిశీలన కేంద్రంలో కనీస వసతులైన తాగునీరు, కుర్చీలు, నీడనిచ్చే టెంట్లు ఏర్పాటు చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.


దుర్గమాత విగ్రహంతో నిర్వాహకులు

కొత్తవాడలో 14 అడుగుల దుర్గమాత విగ్రహం

హనుమకొండ, అక్టోబర్ 2 (ఆంధ్రజ్యోతి): వరంగల్ కొత్తవాడలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలిసారి 14 అడుగుల ఎత్తైన దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నారు. కొత్తవాడలోని వారాహి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కాంట్రాక్టర్ బత్తిని భరత్ చంద్ర కొత్త రాజమండ్రి నుంచి ప్రత్యేకంగా తెప్పించి ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం రాజమండ్రితో పాటు స్థానిక పోచ మ్మమైదాన్ ప్రాంతానికి చెందిన కళాకారులు రకరకాల దేవతల వేషధారణలతో ముందు నడవగా, ఆ విగ్రహాన్ని ఊరేగింపుగా వారాహి కార్యాలయానికి తీసుకువచ్చారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ దుర్గమాత ఉత్సవాల్లో భాగంగా ప్రతీరోజు హోమం, ఇతర పూజాకార్యక్రమాలను నిర్వహించనున్నట్లు భరత్ చంద్ర తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు తంగెళ్లపల్లి సాయి, నరేష్, సాగర్, వెంకటేశ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో ఏఆర్ అశోక్‌బాబు హల్‌చల్

రిజిస్ట్రార్ మల్లారెడ్డితో వాగ్వాదం ● తనకేదైనా అయితే బాధ్యత మీదేనంటూ ఆగ్రహం ● వర్సిటీ భూమిలో తాను ఇల్లు కట్టుకోలేదని వివరణ


రిజిస్ట్రార్ మల్లారెడ్డితో వాగ్వాదానికి దిగిన ఏఆర్ అశోక్‌బాబు (చేతిలో కవర్ పట్టుకున్న వ్యక్తి)

కేయూ క్యాంపస్, అక్టోబరు 2: ఆర్ట్స్ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబు కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనంలో బుధవారం హల్ చల్ చేశారు. వర్సిటీలో ఉన్నత పదవిలో కొనసాగుతున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌బాబు వ్యవహరించిన తీరుపై ఇతర ప్రొఫెసర్లు, వర్సిటీ బోధనేతర ఉద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే..

వర్సిటీకి చెందిన సర్వే నెంబర్ 219లో అశోక్‌బాబు అక్రమంగా ఇల్లు నిర్మించుకున్నారని రెవెన్యూ, మున్సిపల్ శాఖలతో పాటు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ బృందం సర్వే చేసి నిగ్గు తేల్చింది. సర్వేలో అశోక్‌బాబు ఇంటితోపాటు బీసీ కాలనీలోని పలువురి ఇండ్లను కూల్చివేసేందుకు అధికారులు సన్నద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలో వర్సిటీలో తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని వర్సిటీ ఉన్నతాధికారులను విమర్శిస్తూ అశోక్‌బాబు సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. దీనిపై రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి.. మూడు రోజుల కిందట అశోక్‌బాబుకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన అశోక్‌బాబు.. వర్సిటీ పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి కార్యక్రమంలో రిజిస్ట్రార్ మల్లారెడ్డితో వాగ్వాదానికి దిగారు. పరిపాలన భవనం కారిడార్‌లో అశోక్‌బాబు ఒక్కసారిగా పెద్ద అరుపులతో కేకలు వేస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డితో గొడవకు దిగారు. దీంతో పక్కనే ఉన్న వర్సిటీ పరిపాలన అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది అశోక్‌బాబును వారించేందుకు ప్రయత్నించినప్పటికీ వినలేదు. 'నాకేమైనా అయితే మీదే బాధ్యత..' అంటూ మల్లారెడ్డిపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా తన చేతిలోని ప్లాస్టిక్ కవర్‌లో తెచ్చుకున్న పత్రాలను చూపిస్తూ రిజిస్ట్రార్‌ను ప్రశ్నించారు. వర్సిటీకి చెందిన పాత డైరీలోని ఉన్న వర్సిటీ మ్యాప్ చూపిస్తూ.. వర్సిటీ ఆవల తాను ఇల్లు నిర్మించుకున్నానంటూ చెప్పే ప్రయత్నం చేశారు.

కాగా, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా విధుల్లో ఉండి ఇలా ప్రవర్తించడం సరికాదని, ఏదైనా ఉంటే కాగితంపై రాసి ఇవ్వాలని రిజిస్ట్రార్ మల్లారెడ్డి అశోక్‌బాబుకు సూచించినప్పటికీ పట్టించుకోకుండా వాగ్వాదానికి దిగటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ గొడవపై రిజిస్ట్రార్ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సన్నివేశం వీడియోలు వర్సిటీ వాట్సాప్ గ్రూపుల్లో వైరల్‌గా మారాయి.

అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబుపై వేటు

ఉత్తర్వులు జారీ చేసిన రిజిస్ట్రార్ మల్లారెడ్డి



కేయూ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబును సస్పెండ్ చేస్తూ బుధవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ సూచనల మేరకు అశోక్‌బాబుపై వేటు వేసినట్లు ప్రకటించారు. వర్సిటీ భూమిలో తన ఇల్లు నిర్మాణంపై వర్సిటీకి తప్పుడు సమాచారం ఇవ్వడం, తన మొబైల్‌లో వర్సిటీని, ప్రభుత్వ అధికారులను కించపరుస్తూ ప్రకటనలు చేయ డాన్ని వర్సిటీ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ఇటీవల సెప్టెంబరు 29, 2024న జరిగిన వర్సిటీ భూ సర్వేపై వర్సిటీ అధికారులకు కించపరిచారు. అసభ్యకరంగా, క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించారని సస్పెన్షన్ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఇటీవల వర్సిటీ అధికారులు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదని, అలాగే ఉద్దేశపూర్వ కంగా తప్పుడు సమాచారం ఇచ్చారని వెల్లడించారు. తాజాగా బుధ వారం వర్సిటీలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో గందరగోళం సృష్టించారని పేర్కొన్నారు. వర్సిటీ ఉద్యోగుల నిబంధనలు, సీసీఏ రూల్స్ మేరకు అశోక్‌బాబుపై సస్పెన్షన్ వేటు వేసినట్లు రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులలో స్పష్టం చేశారు

గంజాయి తరలిస్తున్న విద్యార్థిపై కేసు

బాలసముద్రం, అక్టోబరు 2: గంజాయిని తరలిస్తూ డిగ్రీ చదువుతున్న విద్యార్థి పట్టుబడిన సంఘటన బుధవారం సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఎస్సై రామారావు వెల్లడించారు. హనుమకొండకు చెందిన రాపోలు సాయికుమార్ నర్సంపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నాడు. సాయి చిన్నతనంలో తండ్రి మరణించగా, తల్లి హైదరాబాద్‌లో నివసిస్తోంది. సాయి తరుచూ తల్లి వద్దకు వెళ్లి వస్తున్న క్రమంలో అక్కడి వారితో ఏర్పడిన పరిచయంతో గంజాయికి అలవాటుపడ్డాడు. ఈక్రమంలో బుధవారం సుబేదారి ఎస్సై రామారావు తన సిబ్బందితో కలిసి ప్రకాష్‌రెడ్డిపేట వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా సాయికుమర్ అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించగా అతడి వద్ద 230గ్రాముల గంజాయి లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. సాయికుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు. అతడి వాహనాన్ని, సెల్‌ఫోన్‌ను సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తనిఖీల్లో పోలీసులు హేమలత, పి.రవికుమార్, రియాజ్ హుస్సేన్, ఎండీ.లియాఖత్ అలీ పాల్గొన్నారు.

పొగుళ్లపల్లి 'ఏకలవ్య'ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

● అత్యుత్తమమైన విద్యనందించాలని అధికారులకు సూచన ● హాజరైన మానుకోట కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా ● ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు


ఏకలవ్య పాఠశాల ప్రారంభంలో వర్చువల్‌గా మాట్లాడుతున్న పీఎం


ఏకలవ్య పాఠశాల ప్రారంభంలో పీఎం మోదీ ప్రసంగాన్ని వింటున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, పీవో చిత్రా మిశ్రా

కొత్తగూడ, అక్టోబరు 2: మహబూబాబాద్ జిల్లా కొత్తగూ డ మండలం పొగుళ్లపల్లిలోని ఏకలవ్య మోడల్ బాలుర, బాలికల గురుకుల పాఠశాలను బుధవారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జార్ఖండ్ రాష్ట్రం నుంచి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాలల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యనందించాలని జిల్లా అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా మాట్లాడుతూ.. రూ.40కోట్లతో అత్యున్నత ప్రమాణాలతో ఏకలవ్య మోడల్ బాలుర, బాలి కల గురుకుల పాఠశాలను నిర్మించారని, పాఠశాలలో 500 మంది విద్యార్థులు, 23 మంది ఉపాధ్యాయులున్నారన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీయాలని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యా ర్థులు పాల్గొని ప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, ఆర్‌సీవో హరిసింగ్, మండల ప్రత్యేకాధికారి సురేష్, ప్రిన్సిపాల్ అజిత్‌కుమార్ సింగ్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్రప్రసాద్, ఏటీడీవో బాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా బతుకమ్మ సంబరాలు ఆరంభం

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 2 : డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలిరోజైన ఎంగిలిపూల బతుకమ్మకు వర్షం వల్ల స్వల్ప అంతరాయం ఏర్పడింది. మండలంలోని ఇప్పగూడెం, ఛాగల్, తాటికొండ, పాంనూర్, మీది కొండ గ్రామాల్లో సంబరాలు ఘనంగా జరిగాయి.


జఫర్‌గడ్ మండలం ఉప్పుగల్లులో మహిళల బతుకమ్మ ఆట పాటల సందడి

స్టేషన్ ఘన్‌పూర్ టౌన్ : డివిజన్ కేంద్రం స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లో వర్షం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. మహిళలు చెరువుకట్ట వద్దకు వెళ్ల లేకపోయారు. ఆరు గంటల ప్రాంతంలో రామలింగేశ్వర స్వామి ఆలయం, తిరుమల నాథ స్వామి దేవాలయంలో బతుకమ్మ ఆడారు. స్టేషన్ ఘన్‌పూర్ మేజర్ పంచాయతీ ఈఓ లింగయ్య ఆధ్వర్యంలో జీపీ సిబ్బంది విద్యుత్ దీపాలు, డీజే సౌండ్ సిస్టంతో బతుకమ్మ పాటలు వినిపించారు. సీఐ జి.వేణు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. శివునిపల్లి పట్టణ నగరేశ్వరాలయం, చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లు చేశారు.

● పాలకుర్తి : తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గుడివాడ చౌరస్తా, ఏపీజీవీబీ బ్యాంకు సమీపంలో మహిళలు రోడ్డుపై బతుకమ్మలను ఒక చోట ఉంచి ఆడపడు చులు ఆడి ఆడి సందడి చేశారు.

● రఘునాథపల్లి : మండలంలోని కంచనపల్లి గ్రామం వినోభనగర్ కాలనీలో సీఎస్ఏఎస్ఎస్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి రోజు జరిగిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో ఉత్సహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ బి.వందన, మహిళ గ్రూపు లీడర్లు నర్సింగా ఐలమ్మ, చేహరి సిల్వమ్మ, నాల్కపల్లి స్వాతి, పద్మ, దేవేంద్ర, లక్ష్మి, యాకమ్మ, సుజాత, సరోజన, యాదమ్మ, యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● బచ్చన్నపేట : బతుకమ్మ వేడుకలు బుధవారం మండలంలో ప్రారంభమయ్యాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచా యతీ కార్యదర్శులు పర్యవేక్షించారు.

● నర్మెట : మండలంలోని మచ్చుపహాడ్, వెల్దండ, అమ్మాపురం, కన్నెబోయినగూడెం, హన్మంతాపూర్, గండిరామవరం, మల్కపేట, బొమ్మకూర్ తదితర గ్రామాల్లోని దేవాలయాల వద్ద మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. మండల కేంద్రంలో వాడవాడన ఎంగిలిపూల బతుకమ్మను వైభవంగా జరుపుకున్నారు.

● లింగాలఘణపురం : మండల వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఆడిపాడారు.

● కొడకండ్ల : అన్ని గ్రామాల్లో స్థానిక మహిళలు ఆయా గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసిన స్థలంలో లైటింగ్ వెలుగుల్లో ఆనందోత్సాహాల మధ్య ఎంగిలి పూల బతుకమ్మను ఆడుకున్నారు. మండల కేంద్రంలో భారీ వర్షం వల్ల స్థానిక మార్కండేయ భవన్‌లో మహిళలు బతుకమ్మ వేడుక నిర్వహించారు.

● తరిగొప్పుల : మండలంలోని అన్న గ్రామాల్లో మహిళలు గ్రామ వీధులలో ఎంగిలి పూల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల మహిళలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● జఫర్‌గడ్: జఫర్‌గడ్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆలయాల ఆవరణలో బతుకమ్మల ను ఒక్కచోట ఉంచి.. బతుకమ్మ, గౌరమ్మలను కీర్తిస్తూ ఆట పాటలతో సందడి చేశారు. పరస్పరం వాయినా లు ఇచ్చుకుని ఆతివలు ఇళ్లకు తరలివచ్చారు.

● రఘునాథపల్లి : బతుకమ్మ వేడుకలు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం ఉత్సహంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయం ముందు, బొడ్రాయి, ఆర్య క్షత్రియ భవనం, వెల్ది క్రాస్ రోడ్డు సమీపంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద మహిళలు బతుకమ్మ..బతుకమ్మ...ఉయ్యాలో..అంటూ ఉత్సాహపూరిత వాతావరణంలో బతుకమ్మ పండుగ ప్రారంభ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.

● దేవరుప్పుల: మండల కేంద్రంతో పాటు గ్రామాల ప్రజలు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇంట్లోనుంచి బతుకమ్మలు బయలు దేరే సమయానికి గంటకు పైగా వర్షం కురియటంతో కూడలీలకు ఆలస్యంగా వెళ్లారు. ముసురు వర్షం కురుస్తున్నప్పటికీ మహిళలు బతుకమ్మలు ఆడారు.

మహిళలు హక్కుల కోసం ఉద్యమించాలి : విమలక్క

పాలకుర్తి, అక్టోబరు 2 : మహిళలపై రోజు రోజుకు జరుగుతున్న అకృత్యాలను నివారించడంలో పాలకులు విఫలమవుతున్నారని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క విమర్శించారు. బుధవారం మండలంలోని మంచుప్పులలో రాత్రి బహుజన బతుకమ్మ వేడుకల్లో విమలక్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక మహిళలతో బతుకమ్మ ఆటా, పాటలతో ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోల్‌కతాలో ప్రభుత్వ డాక్టర్‌ను అత్యాచారానికి పాల్పడిన నిందితులను శిక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇలాంటి ఘటనలు దేశవ్యాప్తంగా రోజుకు పదుల సంఖ్యలో జరుగతున్నా పాలకులు పట్టించుకోకపోవడంతోనే ఘటనలు పునరావతం అవుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ సమీపంలోని దామగుండం అడవులను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. మహిళలు హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుమ్మడిరాజు సాంబయ్య, కాకర్ల రమేష్, సత్తయ్య, యాకన్న ఉన్నారు.


మంచుప్పులలో బతుకమ్మ ఆడుతున్న విమలక్క

బతుకమ్మ పూలు కోస్తుండగా విద్యుదాఘాతం

లింగాలఘణపురం, అక్టోబరు 2 : బతుకమ్మ కోసం టేకుపూలు కోసేందుకు టేకు చెట్టు ఎక్కిన ఓ రైతు విద్యుదాఘాతానికి గురైన సంఘటన లింగాలఘణపురం మండలం వడ్డిచర్లలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన వట్టిపల్లి వీరస్వామి అనే రైతు బతుకమ్మ పేర్చేందుకుగాను పూలు సేకరించేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఓ టేకు చెట్టు ఎక్కి టేకుపూలు కోస్తుండగా చెట్టు పైగా వెళ్లిన విద్యుత్ వైర్ల నుంచి చెట్టుకు విద్యుత్ సరఫరా జరిగి వీరస్వామి కిందపడ్డాడు. దీంతో అపస్మారక స్థితికి చేరుకోగా గమనించిన స్థానికులు వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం వీరస్వామి పరిస్థితి నిలకడగానే ఉన్నట్టు సమాచారం.

కేజ్ వీల్స్ చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్

దేవరుప్పుల, అక్టోబరు 2: ట్రాక్టర్ కేజ్ వీల్స్ దొంగిలించిన వ్యక్తిని బుధవారం దేవరుప్పుల పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన వన్నెకాల భీమేష్ తన వ్యవసాయ బావి వద్ద ఉన్న ట్రాక్టర్ కేజ్ వీల్స్ ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు సెప్టెంబరు 21న దొంగిలించారని ఫిర్యాదు చేశాడు. బుధవారం గొల్లపల్లి క్రాస్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా టాటా ఏసీ ట్రాలీలో కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తీగల సురేష్ అనే వ్యక్తి కేజ్ వీల్స్ అమ్మటానికి తీసుకెళ్తుండగా పట్టుకున్నారు. సురేష్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగిలించినట్టు ఒప్పుకున్నాడు. వెంటనే సురేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై వివరించారు.

టీజీఎన్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా రవీందర్


రవీందర్

చిలుపూర్, అక్టోబరు 2 : తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య (టీజీఎన్ఎస్ఎస్) జనగామ జిల్లా అధ్యక్షుడిగా, మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన అక్కెనపల్లి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర అధ్య క్షుడు ఆకుల సదానందం వెల్లడించారు. ముఖ్య సలహాదారుడిగా కొత్త వెంకట్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా నెల్లుట్ల రవీందర్ రావు, కన్వీనర్‌గా నంచర్ల వైకుంఠం, ముఖ్య కార్యదర్శిగా వంగ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చెరుకు పాపయ్య ఎన్నికయ్యారు.

సీడ్‌బాల్స్ చల్లిన వాసవి క్లబ్ సభ్యులు

లింగాలఘణపురం, అక్టోబరు 2: మండలంలోని కళ్లెం శివారులో జనగామ-జీడికల్ రహదారికి ఇరుపక్కలా స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 5 వేల సీడ్ బాల్స్‌ను వెదజల్లారు. రాష్ట్ర వాసవి క్లబ్ పిలుపు మేరకు మండల అధ్యక్షుడు దారం అశోక్, గొడిశాల శివరామకృష్ణ, దేవునూరి రమణలు సీడ్ బాల్స్ వెదజల్లి విస్తృతంగా మొక్కల పెంపకం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వాతావరణ సమతుల్యత కోసం వాసవి క్లబ్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.

ఉపాధి పనులను వినియోగించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 2 : ఉపాధిహామీ పనులను రైతులు, ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీడీవో విజయశ్రీ తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని జీపీ కార్యాలయంలో జరిగిన ఉపాధిహామీ పథకంలో భాగంగా అక్టోబరు 2 నుంచి నవంబరు 30తేది వరకు 2025-26 సంవత్సరంలో చేయాల్సిన పనులపైన ప్రణాళిక రూపొందించడంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఈవో చుక్క లింగయ్య, సిబ్బంది గట్టు మంజుల, దామెర రవి, స్వామి, కుంభం రాజు తదితరులు పాల్గొన్నారు.

బైక్ దొంగను పట్టుకున్న పోలీసులు

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 2 : బైక్‌ను ఎత్తుకెళుతున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్న సంఘటన బుధవారం సాయంత్రం డివిజన్ కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జివద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అండర్ బ్రిడ్జి వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన చత్రం జంగడే అనే వ్యక్తి బైక్‌పై వచ్చాడు. బైక్‌కు సంబంధించిన పత్రాలను అరాతీయగా సరైన సమాధానం రాకపోవడంతో విచారణ జరుపగా శివునిపల్లిలో బైక్‌ను దొంగిలించి తీసుకెళుతున్నట్లు తెలిపాడు. దీంతో నింధితుడిని, బైక్‌ను పోలీస్ స్టేషన్‌కు తరిలించారు. శివునిపల్లి గ్రామానికి చెందిన వంగ రమేష్‌కు చెందిన బైక్‌గా గుర్తించి బాధితుడికి పోలీసులు సమాచారం అందించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని బైక్‌ను కోర్టు ద్వారా బాధితుడికి అందిస్తామని సీఐ జి.వేణు తెలిపారు. బాధితుడు పోగొట్టుకున్న బైక్‌ను 24గంటల సమయంలోనే పట్టుకోవడం పట్ల ఎస్సై వినయ్‌కుమార్, సిబ్బందిని సీఐ అభినందించాడు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

లింగాలఘణపురం, అక్టోబరు 2: లింగాలఘణపురం మండల వ్యాప్తంగా స్వచ్ఛతా మీ సేవా కార్యక్రమలో భాగంగా అన్ని గ్రామాల పారిశుధ్య చర్యల్లో ప్రత్యక్షంగా భాగస్వామ్యులైన గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఆయా గ్రామాల వారిగా బుధవారం ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, రమ్య, శంకర్, సంతోషిమాత, నాగరాజు, వీరస్వామి, కర్ణాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద బతుకమ్మకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్

జనగామ, అక్టోబరు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పెద్ద బతుకమ్మ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతం చేసుకుంది. జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు వద్ద గల సెయింట్ మెరీస్ పాఠశాల ముందస్తు బతుకమ్మ వేడుకల్లో భాగంగా బుధవారం 36.2 అడుగుల బతుకమ్మను తయారు చేసి అంతర్జాతీయ స్థాయిలో పేరు సంపాదించింది. ఈ బతుకమ్మను తయారు చేసే క్రమంలో పాఠశాల యాజమాన్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 30 మంది ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, 700 మంది విద్యార్థులు పాల్గొని 24 గంటల లోపు తయారు చేశారు. దీనికి గాను వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తరఫున నరేందర్ గౌడ్, సుభాషిణి విచ్చేసి ఇంతకు ముందు ఉన్నటువంటి 31 అడుగుల బతుకమ్మ రికార్డును బ్రేక్ చేసి అంతకన్నా పెద్ద ఎత్తు బతుకమ్మను తయారు చేసినందుకు గాను వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికేట్ ఇచ్చి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసాని శ్రీధర్‌ను ఘనంగా సన్మానించారు.


రికార్డును సొంతం చేసుకున్న పెద్ద బతుకమ్మ

జిల్లా వాసికి డీఎస్సీ తెలుగులో ఫస్ట్ ర్యాంకు


సాగర్

జనగామ కల్చరల్, అక్టోబరు 2 : జనగామ జిల్లా వాసి డీఎస్సీ తెలుగు పండిట్ పరీక్షల్లో ఫస్ట్ ర్యాంకు సాధించారు. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన హరికథా భాగవతార్ బొడిగె లక్ష్మీనారాయణ రెండవ సంతానమైన బొడిగె సాగర్ ఇటీవల నిర్వహించిన డీఎస్సీ లో మొదటి ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు. సాగర్ యాదాద్రి నల్గొండ జిల్లా యాదగిరిగుట్ట లోని శ్రీలక్ష్మీనర్సింహ స్వామి సంస్కృత విద్యాపీఠంలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి, తిరుపతి లోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బీఈడీ పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీజీ తెలుగు, సంస్కృతం చదివారు. ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేస్తుండగా, ఇటీవల జరిగిన డీఎస్సీలో జనగామ జిల్లా మొదటి ర్యాంకు (100కు 79.53 పాయింట్లు) సాధించి ఎల్‌పీలో ఉపాధ్యాయులుగా ఎంపిక కానున్నారు. ఈ సందర్భంగా సాగర్‌ను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, మిత్రులు అభినందించారు.

నల్లా నర్సింహులుకు ఘన నివాళులు


జనగామలో నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

జనగామ కల్చరల్, అక్టోబరు 2 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయనకు ఘన నివాళులర్పించారు. పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) అధికార ప్రతినిధి పిట్టల సతీష్, జనగామ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, నల్ల నర్సింహులు మనవడు డాక్టర్ శ్రీనివాస్, పద్మశాలి కల్యాణమండప నిర్మాణకమిటీ ఉపాధ్యక్షుడు భోగ రాందయాకర్, చేనేత సెల్ జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సామల పరమేశ్వర్ పాల్గొనిమాట్లాడారు. నల్లా నర్సింహులు విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించి గౌరవించుకోవాలని, జనగామ జిల్లాకు నల్లా నర్సింహులు పేరుపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనార్ధన్, శ్రీనివాస్‌బాబు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ...

నల్లా నర్సింహులు 98వ జయంతిని పురస్కరించుకొని సీపీఐ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్.రాజారెడ్డి, నర్సింహులు కుమార్తె చింతకింది అరుణ, డాక్టర్ శ్రీనివాస్, ఆది సాయన్న, మంగళంపల్లి జనార్ధన్, సొప్పరి సోమయ్య ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజారెడ్డి మాట్లాడుతూ నర్సింహులు సేవలు వెలకట్టలేనివన్నారు.నల్లా నర్సింహులు జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో గుర్రం మధు, వెంకటాద్రి పాల్గొన్నారు.

● పాలకుర్తి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు జయంతిని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని బస్‌స్టాండ్ సమీపంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల నర్సింహులు కూమార్తె చింతకింది అరుణ హాజరు కాగా, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య మాట్లాడారు.

● దేవరుప్పుల : మండలంలోని కడవెండిలో తెలంగాణ నల్ల నర్సింహులు జయంతిని సీపీఐ, బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్మారకస్థూపానికి ఆయా పార్టీలు వేర్వేరుగా పూలమాలులు వేసి ఘనంగా నివాళులర్పించారు.

'అధికారాలను హరించేందుకే జమిలీ'

పాలకుర్తి, అక్టోబరు 2 : కేంద్రంలోని భారతీయ జనతా ప్రభుత్వం రాష్ట్రాల హక్కులు, అధికారాలను కాలరాసేందుకు జమిలీ ఎన్నికలు పెట్టేందుకు ఆలోచిస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదిర్శి వర్గ సభ్యుడు ఎండి. అబ్బాస్ విమర్శించారు. బుధవారం మండలంలోని మంచుప్పులలో ఆ పార్టీ నిర్వ హించిన గ్రామ మహాసభలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. అనంతరం బాణాల వెంకన్నను గ్రామ కార్యదర్శిగా నియమించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కనకారెడ్డి, సింగారపు రమేష్, విజయేందర్, మాచెర్ల సారయ్య, నాగయ్య, ఎండి. శంషోద్దీన్, యాకయ్య, వేల్పుల నరేష్, రజిత, లక్ష్మీ, యాకమ్మ, మైసమ్మ, మాధవి, ఎల్లయ్య, చంద్రయ్య ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు


మహేశ్


నక్షత్ర

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 2 : డివిజన్ కేంద్రంలోని హోళి క్రాస్ పాఠశాల విద్యార్థులు నలిమెల మహేష్, నక్షత్ర రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఫాదర్ వెల్‌ఫ్రెడ్ తెలిపారు. బుధవారం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఛాగల్‌లోజరిగిన జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 3 నుంచి 5వ తేది వరకు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొననున్నారని తెలిపారు.

గాంధీ సిద్ధాంతాలే ప్రేరణ

(3వ పేజీ తరువాయి)

నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, ఉడుగుల రమేష్, మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, పజ్జూరి లక్ష్మీనర్సయ్య, దేవరాయ ఎల్లయ్య, మార్గ ఉపేందర్, జగదీష్, బొమ్మకంటి అనిల్, కోట వినోద్, మహేష్, కీర్తి నర్సయ్య, గణపురం కార్తీక్, కాసుల శ్రీనివాస్, చంద్రం, హరిప్రసాద్, శశిధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో...

జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. బస్టేషన్‌లో పని చేస్తున్న స్వీపర్లను సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు రవీందర్, ఉమాదేవి, శ్రీనివాసరావు, బాలరాజు, డాక్టర్ వంశీ, డీఎం స్వాతి, యాదమణిరావు, సమ్మయ్య యాకయ్య, టీబీఎస్.రెడ్డి పాల్గొన్నారు.

ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ...

జనగామ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమున ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య ప్రముఖులు మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, గంగిశెట్టి ప్రమోద్, బిజ్జాల నవీన్, పజ్జూరి గోపయ్య, పోకల లింగయ్య, గట్టు వెంకటేశ్వర్లు, రామిని శివుడు, శర్విరాల ఉపేందర్, బెలిదె శ్రీధర్, బెజగం భిక్షపతి, లగిశెట్టి వీరలింగం, శివరామకృష్ణ, జైన వెంకటరమణ, ఐత శ్రీనివాసులు, ముప్పారపు రాములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో

జనగామ కల్చరల్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ జనగామ సబ్ జైలును సందర్శించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి గౌరవ వందనం చేసి నివాళులర్పించారు. అనంతరం ఖైదీలతో అక్టోబరు రెండవ తేదీ ప్రత్యేకతను వివరించారు. మహాత్మాగాంధీ ఆచరించిన సూత్రాల గురించి వివరించారు. ప్రతి నేరానికి కారణం అత్యాశ, కోపము, మెదడును అదుపులో ఉంచుకోలేకపోవడమన్నారు. రోజూ ధ్యానంచేయాలని, తద్వారా మెదడును అదుపులో ఉంచుకోవాలని కోరారు. విచారణలో ఉన్న ఖైదీలను ఉద్దేశించి మీరందరూ నేరస్తులుకారని, నేరము మోపబడిన వారు మాత్రమేనన్నారు. జైలులో ఉన్న ఖైదీల సంఖ్య చాలా వరకు తగ్గిందని, బెయిల్ మంజూరు అయినా డబ్బులు చెల్లించలేని పేద ఖైదీలు ఉన్నట్లయితే వారికి సత్వరమే బెయిల్ ఇవ్వటానికి తగు ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమ ముగింపులో ఖైదీలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

● రఘునాథపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని కంచనపల్లి, గబ్బెట గ్రామాల్లో గాంధీ విగ్రహాలకు కాంగ్రెస్ నాయకులతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, కడారి రవి, రంగోజు ఈశ్వరయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు కూరెల్లి పెద్ద ఉపేందర్, పడకంటి రవీందర్, అయితా జయరాములు, బెల్దె నాగన్న, శ్రీనివాస్, బచ్చు చిరంజీవులు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు దుబ్బాక యాదగిరి, గుండ వెంకటయ్య, మరికుక్కల యాదగిరి, చంద్రా రెడ్డి, నారాయణ, రాములు, అంజనేయులు, తాళ్లపల్లి యాదగిరి, గూడ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● పాలకుర్తి : మండల కేంద్రంలో మహాత్మాగాంధీ జయంతిని గ్రామ పంచాయతీ వద్ద గాంధీ విగ్రహానికి కాంగ్రెస్, బీఆర్ఎస్,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, యాకాంతరావు, ఐలేష్‌యాదవ్, ఎడవెల్లి సోంమల్లయ్య, సోమేశ్వరరావు, చిలువేరు కృష్ణమూర్తి, కమ్మగాని పరమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరాచారి, వెకన్న, బీఆర్ఎస్ నాయకులు నవీన్ ఉన్నారు.

● చిలుపూర్ : మండలంలోని మల్కాపూర్, చిన్నపెండ్యాల, చిలుపూర్ తదితర గ్రామాల్లో గాంధీ జయంతిని పురస్కరించుకుని పంచాయతీ కార్యదర్శులు నవనీత, తౌటిరెడ్డి శశిధర్‌రెడ్డి, ఎమ్డీ ఆజీజ్‌పాషా, మాజీ సర్పంచ్ కొంగరి రవి తదితరులు గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాల్లో గ్రామస్థులు పాల్గొన్నారు.

● బచ్చన్నపేట: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. జీపీలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో మహాత్ముడి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద గాంధీజీ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాసంఘాల నేతలు పూలమాలలు వేశారు.

● నర్మెట : మండల కేంద్రంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో, పోలీస్‌స్టేషన్‌లో గాంధీ జయంతిని నిర్వహించారు. సీఐ అబ్బయ్య గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని యాదవ కాలనీలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సై నగేష్, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రంగు మురళి, జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

● లింగాలఘణపురం: మండలంలోని కుందారం, లింగాలఘణపురం, నవాబుపేట, నెల్లుట్ల గ్రామాల్లోని గాంధీ విగ్రహాలకు స్థానికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

● తరిగొప్పుల : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవాసవి కన్యక పరమేశ్వరి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వైశ్యులు, పలు రాజకీయ పార్టీల నేతలు మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలోని గాంధీ విగ్రహానికి పూలమాలులు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు బెజుగం లక్ష్మీనారాయణ మాట్లాడగా, నాయకులు జిడిగం సుధాకర్, రాజేందర్, లక్ష్మీనారాయణ, మాశెట్టి వేణుగోపాల్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, దామెర థామస్, పండుగ కనకయ్య, మేరుగోజు సుధాకర్, దామెర లూక, మంద చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

● స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్ : జాతిపిత, మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బుధవారం స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లో ఘనంగా నిర్వహించారు. ఘన్‌పూర్ గాంధీ చౌరస్తా వద్ద, శివునిపల్లి గాంధీ విగ్రహానికి కాంగ్రెస్, ఆర్య వైశ్య సంఘం, వాసవి క్లబ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, కె.సతీష్, ఎల్లయ్య, వెంకటయ్య, కోటి, ఆర్య వైశ్య సంఘం, ఐవీఎఫ్, వాసవిక్లబ్ నాయకులు యాద శ్రీనివాస్, ఎస్.వెంకట్రాం నర్సయ్య, పి. సోమశేఖర్, గోలి రాజశేఖర్, ఐత బుచ్చిబాబు, గోలి శ్రీను, టి.రవికిరణ్, ఎ.కిషన్‌రాజు, మామిడాల వెంకటేశ్వర్లు, గట్టు రమేశ్, జి.సంపత్, ఎ.మధు తదితరులు పాల్గొన్నారు. యువ శక్తి యూత్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు ఎం.వరుణ్, ఎస్.అభిషేక్, కె.శ్రీనివాస్, జె.విజిత్, అన్వేష్, కరుణాసాగర్, బంటి, సింగపురం రవి పాల్గొన్నారు.


కలెక్టరేట్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్, అధికారులు

● జఫర్‌గడ్ : జఫర్‌గడ్‌లోని సెంటర్‌లో గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా, మండల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, సేవాదళ్ జిల్లా నాయకులు మామిడాల సోమనారాయణ, మామిడి శీనయ్య, టి.రాజేందర్, రాజయ్య, కుల్ల రాజు, తోట శంకర్, సిహెచ్.అశోక్, టీడీపీ మండల అధ్యక్షుడు సిహెచ్.సోమనర్సయ్య, ఎండి.దస్తగిరి, బుడిగె లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేవూరి రమేశ్, సిహెచ్.కృష్ణమూర్తి, శ్రవణ్‌కుమార్, అంచూరి యుగంధర్, దాంశెట్టి రామయ్య, ఇమ్మడి అశోక్, దొడ్డ రాజ్‌కుమార్, సుధీర్ సంతోష్, గ్రామస్థులు పాల్గొన్నారు. అలాగే జఫర్‌గడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గాంధీ జయంతి కార్యక్రమంలో ఎంపీడీఓ సుమన్, కార్యదర్శి రాజేశ్వర్‌రావు, సిబ్బంది, తదితరులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.

● దేవరుప్పుల : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సీతారాంపురంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు వేర్వేరుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయడైరీ జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మండల తహసీల్దాల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆర్ఐ రాజు, అటెండర్లు యాకయ్య, అక్బర్, కాంగ్రెస్ నాయకులు ఉప్పల సురేష్‌బాబు, ఆవుల సురంజన్‌రెడ్డి, ఓడపెల్లి రవీందర్. తోటకూరి పాండు కృష్ణ, గణేష్, ఇన్నుల నాగరాజు, భూక్యా సజ్జన్, యాకస్వామి, వరికెల రతన్, బస్వ జహంగీర్, దూదాటి మైసారావు, పెండెం సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు బస్వ మల్లేశం, బస్వ వెంకన్న, ఆవుల వీరన్న, వీరాచారి, యాకూబ్‌పాషా, గుంటి యాదగిరి, బస్వ మల్లయ్య, అంబటి మహేష్, కట్కూరి నర్సయ్య, పలుచం మల్లయ్య, దూడల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

● కొడకండ్ల : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు డి.సురేష్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి, బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు పి.ఉపేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమంలో మసురం రవీందర్, ధర్మారం భిక్షపతి, ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య, కుందూరు అమరేందర్‌రెడ్డి, పసునూరి మధుసూదన్, వలభోజు రమేశ్, కోటగిరి కుమార్, ఐత రాజు, డి.నాగరాజు, బీజేపీ నిర్వహించిన కార్యక్రమంలో ఎస్.కోటేశ్వర్, ఎం.సోమన్న, అంజనేయులు, వ్యాస్, మసురం ఉపేందర్, రాపోలు ఊరేశ్, నర్సింగాపురం గ్రామపంచాయతీలో కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.